

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 29 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 16


## అగ్గిపెట్టె రాజకీయాలతో ఆత్మహత్యలకు ప్రేరేపించొద్దు..!

సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పాటు

కెసిఆర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం : మంత్రి పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 28(మేజర్ న్యూస్ సూర్య): సోనియాగాంధీ లేకపోతే వందల కేసీఆర్ లు వచ్చిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని, అగ్గిపెట్టె రాజకీయాలతో ఆత్మహత్యలకు ప్రేరేపించొద్దని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని అంబేద్కర్ కూడలిలో సోనియాగాంధీ చిత్రపటానికి మంత్రి క్షీరాభిషేకం మిగతా 2లో..




## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి చట్టం

భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

భీమదేవరపల్లి (ఎల్కతుర్తి), ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. మండలంలోని వివిధ మిగతా 2లో..

## సివిల్ సప్లై అధికారుల ఒత్తిడి నుంచి విముక్తి కల్పించండి

రబి ధాన్యం నుండి రా రైస్ బియ్యం ఇవ్వలేము

గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కు రైస్ మిల్లర్ల వినతి పత్రం



7లో

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్పెక్టర్ల బదిలీ 2లో

## కేసీఆర్ స్పీచ్ లో పస లేదు

- ప్రజలు రాలేదు అంటే ఇజ్జతి పోతుందని పోలీసుల పై నిందలు
- టిఆర్ఎస్ పుట్టి 25 సంవత్సరాలు అయిందా లేక బీఆర్ఎస్ పుట్టి 25 సంవత్సరాలు అయిందా
- అల్లుడు హరీష్, కూతురు కవితలను అయ్యకొడుకులు పక్కకు పెట్టించే పనిలో ఉన్నారు
- బీఆర్ఎస్ అయ్యా కొడుకుల పార్టీ అయింది
- కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ సార్ కు నివాళులు కూడా అర్పించకుండా వారి ఫోటోలు పెట్టకుండా అవమానించిన కేసీఆర్
- ఎల్కతుర్తి లో సభ పెట్టి వరంగల్ లో సభ అని చెప్పుకోవడం సిగ్గు చేటు
- తెలంగాణ మహిళలను అవమానించిన కేసీఆర్ పై మహిళ కమిషన్ స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్, కేసీఆర్ స్పీచ్ లో పస లేదని ,ఆవిర్భావ సభ కు ప్రజలు రాలేదు అంటే ఇజ్జతి పోతుందని పోలీసులు అడ్డుకున్నారని వాళ్ల పై నింద వేయడం సిగ్గుచేటు అని బిజేపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి, మాజీ ఎంపి సీతారాం నాయక్, మార్తినేని ధర్మారావు లు అన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పెట్టి 25 సంవత్సరాలు అయిందా లేక బీఆర్ఎస్ పుట్టి 25 సంవత్సరాలు అయిందా అని ప్రశ్నించారు. ఎల్కతుర్తి ఆవిర్భావ సభలో కేసీఆర్ ఉపన్యాసం పసలేదని చెప్పారు. అల్లుడు హరీష్ మిగతా 2లో..

# దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టం



మొదటి పేజీ తరువాయి..

గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు తమ తమ భూ సమస్యలకు సంబం. దించి ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురాగా వాటికి భూభారతి చట్టం ద్వారా ఉన్న పరిష్కారం మార్గాలను ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్ తెలియజేశారు. రైతులు ఈ చట్టానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. పలువురు రైతులు ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న ఇబ్బందులు, భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా లభించనున్న పరిష్కారం గురించి సభా వేదిక వద్ద మంత్రుల సమక్షంలో వివరించారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భు తమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచ లేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంద



న్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కార మయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30వ తేదీ నాటికి అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మా ర్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతర ణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.



ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా చిత్తశుద్ధితో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ కూడా



ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, రైతన్నలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పేద ప్రజల ఇళ్లల్లో సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు వచ్చిందన్నారు.సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి విచారణ జరిపించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సబ్సిడీ రూ. 2.50 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్గిపెట్టె రాజకీయాలతో ఆత్మహత్యలకు ప్రేరేపించొద్దు..!

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడిన వ్యాఖ్యలకు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్సే అని కెసిఆర్ మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలన్నారు. సోనియాగాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని శాసనసభలో అనేక సందర్భాల్లో కెసిఆర్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కోసం ఈ అంశాన్ని మాట్లాడకపోవడమే మంచిదని హితవు పలికారు. ప్రత్యేక తెలంగాణ ఇవ్వడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్ని కష్టాలు, ఇబ్బందులు అనుభవించారో ప్రత్యక్షంగా కెసిఆర్ కు తెలుసన్నారు. యూపీఏ కూటమి మిత్రపక్షాలను ఒప్పించడంలో ఆంధ్ర ప్రాంత శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇబ్బంది పెట్టిన, రాష్ట్రం ఏర్పాటును అడ్డుకునేందుకు ప్రయత్నించిన సోనియాగాంధీ తెలంగాణకు సహకరించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శాసనసభ తిరస్కరించినా, ఆంధ్ర నాయకులు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన గొప్పతల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ విలన్ అనే మాటలు మాట్లాడడం సబబు కాదని, అది కేసీఆర్ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, మాడుగుల గోపి,పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు, బొల్లంపల్లి కాంతారావు, డబ్బా శంకర్, వల్లెపు మహేందర్, అల్లెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ స్పీచ్ లో పస లేదు

మొదటి పేజీ తరువాయి..

కూతురు కవిత ను అయ్య కొడుకులు కలిసి ఖతం పట్టించే పనిలో ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆయ్యా కొడుకుల పార్టీ అయిం దన్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రజల పక్షాన మాట్లాడుతా కొట్లాడు తానడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ పెట్టిన నాడు కేసీఆర్ పక్కకు ఉన్నోళ్లు నిన్నటి సభలో కేసీఆర్, కేటీఆర్ తప్ప ఆ రోజు ఉన్న వాళ్లు కేసీఆర్ పక్కన ఒక్కరు కూడా లేరని తెలిపారు. అధి కారంలో ఉన్నప్పుడు ఇలాంటి పిచ్చి కూతలు కుస్తేనే ప్రజలు ఫామౌస్ లో కూర్చొబెట్టారని అయినా అబద్దాలు ఇంకా చెప్పి తన పార్టీ కార్యకర్తలను మోసం చేస్తున్నాడని చెప్పారు. ఆవిర్భావ సభ లో కొండా లక్ష్మణ్ బాపూజీ, జయ శంకర్ సార్ కు కనీసం నివా ళులు కూడా అర్పించకుండా కేసీఆర్ అవమానించాడనితెలిపారు. ఎల్కతుర్తి లో సభ పెట్టి వరంగల్ లో సభ అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ చిన్నమ్మ సుష్మ స్వరాజ్ పాత్ర మరవలేనిదని అది చిరస్మరణీ యమన్నారు. కేసీఆర్ మోసపూరిత ఉపన్యాసాలతో 1600 మంది విద్యార్థులు ఆత్మ బలిదానం చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ కు విలన్ 2 కేసీఆర్ అని ప్రజలు అంటున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మి స్వరూపులైనా ఆడ పిల్లలను ఆడ పోరీలు అని అవమాన పరిచారని తెలంగాణ ఆడ పడుచులను కేసీఆర్ అవమానించాడని అన్నారు. కేసీఆర్ తక్షణమే తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మహిళ కమిషన్ వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




ఆవిర్భావ సభతో కేసిఆర్ అసలు రంగు బయటపడిందన్నారు. ఆపరేషన్ కగార్ ను ఆపాలని అంటున్న కేసీఆర్ మావోయిస్టులు అమాయకపు ప్రజలను , భద్రత దళాలను చంపినప్పుడు సోయి లేదా అని అన్నారు. అప్పుడు అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడని కేసీఆర్ ఇప్పుడు వాళ్లకు వత్తాసుగా మాట్లాడటం చూస్తుంటే విడ్డురంగా ఉందన్నారు. 11 ఏళ్లలో తెలంగాణ కు కేంద్రం ఇచ్చిన నిధుల పై లెక్కలు చెప్పడానికి సిద్దం గా ఉన్నామని , ఎప్పుడు ఎక్కడికి రావాలో టైమ్ , ప్లేస్ నువ్వే డి సైడ్ చేసి చెప్పు ఆధారాలతో సహా వస్తామని సవాల్ చేశారు. కాశ్మీర్ లో అమాయక టూరిస్ట్ లు చనిపోతే 5 రోజులు నుండి సోయి లేదు నీవు ఫామ్ హౌజ్ లో కూర్చుండి ఎం చేసినవ్ బయటకు రావు ఐదు రోజుల తరువాత సభ పెట్టి అక్కడ నివాళులు అర్పిస్తావా అని ప్రశ్నించారు. సమావేశంలో కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి. రాజేశ్వర్ రావు, డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం



హనుమకొండ, ఏప్రిల్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి సోమవారం చేరుకోగా



రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా చేరుకోగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. హెలిపాడ్ నుంచి రోడ్డు మార్గాన ఎల్కతుర్తి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

## సీపీని కలిసిన వరల్ పీస్ బాధ్యులు



హనుమకొండ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య: వరల్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ బాధ్యులు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం కమీషనరేట్ లోని వారి కార్యాలయంలో కలిసి సంస్థ చేపడుతున్న శాంతి కార్యక్రమాలను సీపీకి వివరించారు. మంచి కార్యక్రమాలు చేపడుతున్న సంస్థకు సహకారం అందిస్తామన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహిస్తున్న మన పండుగలు కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్, వ్యవస్థాపకులు మొహమ్మద్ సిరాజుద్దీన్, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, పీఆర్వో నిమ్మల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో నడవాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

పలిమెల ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్ సూర్య): యువత సన్మార్గంలో నడవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలు గడ్చిరోలి, బీజాపూర్ మరియు ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను పలిమేల మండల కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుతో కలిసి ఎస్పీ వాలీబాల్ ఆడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. సరిహద్దు ప్రజలు, యువతతో మమేకమవ్వడమే ప్రజా భరోసా టోర్నమెంట్






ముఖ్య ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. పలిమేల మండలంలో త్వరలోనే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత మావోయిస్ట్ ల మాయ మాటలు నమ్మవద్దని, సంఘవిద్రోహులకు దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బెట్టింగ్లకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొంటే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు . ఈ టోర్నీలో మహారాష్ట్ర గచ్చిరోలి, చతిస్గడ్ బీజాపూర్, ములుగు, భూపాలపల్లికి చెందిన మొత్తం 105 టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవ్పూర్, కాటారం సిఐ లు, రామచందర్ రావు, నాగార్జున రావు, పలిమేల ఎస్సై రమేష్, ఎస్సైలు పవన్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, మహేందర్ నరేష్, శ్రీనివాస్, వాలీబాల్ క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని

# ప్రజావాణిలో ఫిర్యాదు:ప్రజాసంఘాల నాయకులు

వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 28: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జరుగుతున్న అవినీతి ఆక్రమాల అవకతకాలపై సోమవారం ప్రజా సంఘాల నాయకులు రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మచ్చ రాజు, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్ లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో జిల్లా అడిషనల్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ గత ప్రభుత్వాల హయాములో ఇండ్లు మంజూరై లబ్ధి పొందిన వారి కుటుంబాలకు, ప్రభుత్వ ఉద్యోగస్తుల కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపిక చేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరామ్మ కమిటీ సభ్యులు, అధికారులు కుమ్మక్కై అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు ఇండ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం గ్రామానికి కనీసం 100 ఇండ్లు మంజూరు చేయకుండా కేవలం గ్రామానికి 20 నుండి 30 ఇండ్లు మంజూరు చేసి లబ్ధిదారుల ఎంపిక బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఇవ్వడం వలన గ్రామములో ఇల్లు లేని




నిరుపేదలకు అన్యాయం జరగడమే కాకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం వలన అసలైన పేదలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని వారు అన్నారు. ఇట్టి విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామసభల ద్వారా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయవలసిందిగా వారు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

# మండల కేంద్రంలో సహకార సంవత్సర అవగాహన ర్యాలీ

గణపురం రూరల్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ సూర్య: అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గుర్రం సురేష్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ విడిది నేని అశోక్ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి చోట మియా రైతులు సభ్యులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

### రైతులకు అవగాహన కల్పించేందుకే సదస్సుల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మహదేవపూర్/ పలిమల ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:భూ సమస్యలు పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందనిరైతులకు అవగాహన కల్పించేందుకే సదస్సులో ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జిల్లాలోని మహదేవపూర్ పలిమల మండలాల్లో రైతు వేదికల్లో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ద్వారా వివరించి ప్రజలు అడిగిన సమస్యలకు సమాధానాలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సత్వర సేవలు భూ భారతి చట్టం ద్వారా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.భూ సమస్యలు పరిష్కారానికి దరణిలో సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ భూ భారతి చట్టంలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని అన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రజలకు సులువువైన, సులభతర పారదర్శకమైన చట్టం అందుబాటులోకి తేవాలని. ప్రభుత్వం నిపుణుల వేసి దేశ వ్యాప్తంగా కమిటీ విచారణ చేసి నూతన భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు తెలిపారు. నూతన భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టం- 2025 ద్వారా భూ సమస్యలు. పరిష్కారానికి సెక్షన్ల వారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ఏదైనా సమస్య వచ్చినప్పుడు దరఖాస్తులు స్వీకరించి ఇరు వర్గాల వారికి నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్యను పరిష్కరించడం కోసం తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయిలలో నిర్ణీత సమయంలో రైతుల న్యాయం జరిగేలా చట్టం రూపొందించారని అన్నారు. ఈ అవగాహన సదస్సులో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ లు అనిల్, ప్రహ్లాద్ రాథోడ్ ఎంపీడీవో లు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు వ్యవసాయ అధికారి శ్రీ పాల్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి సుప్ర జ్యోతి, పిఏసీఎస్ ఛైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

### అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి

### కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్ సూర్య ) : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని, వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలని, ఈ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం





క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం స్వీకరించిన దరఖాస్తులను మూడు కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారిగా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితా ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ పీడీ సూర్య నారాయణ, ఏపీడీ వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ఈడీఎం దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**గ్రీవెన్స్ లో 53దరఖాస్తుల స్వీకరణ : కలెక్టర్**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో 53దరఖాస్తులను స్వీకరించినట్లు కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఈ దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూసమస్యలు సంబంధించి 20, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 7, పింఛన్ ఒకటి, ఉపాధి కల్పనకు 6, ఇతర శాఖలకు సంబంధించి 19దరఖాస్తులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్. మహేందర్ జీ, వివిధ శాఖల జిల్లా ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి

### జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ

### మహాదేవపూర్ రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన

మహాదేవపూర్ ఏప్రిల్, 28 (మేజర్ న్యూస్ సూర్య) : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి ఆర్వోఆర్ 2025 చట్టాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం రైతువేదికలో జరిగిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చట్టం యొక్క ప్రాధాన్యతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి



చట్టంతో రైతుల భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో అనేక సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, కానీ అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ లో ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధా రంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచు కోవాలని, చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ధరణి నుంచి




కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ స్టడీ క్రింద రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెలలో మన జిల్లా నుండి ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతయ్య, మాజీ ఎంపీపీ, బాన్సుడ్ రాణి బాయ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్ , మాజీ సింగల్ బిండ చైర్మన్ వామన్ రావు, రైతులు వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భూభారతి ఆర్ఓఆర్ చట్టం పై రైతులు అవగాహన కలిగి ఉండాలి



తొర్రూర్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య): చారిత్రాత్మకం,సులభతర పారదర్శకంమైనది, నూతన భూభారతి చట్టం 2025, సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల రైతులు, ప్రజలందరికీ న్యాయమైన సత్వర సేవలు,భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు సోమవారం పెద్ద వంగర, తొర్రూరు మండలాల రైతు వేదికలలో, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కే.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరు కావడం అనంతరం తెలంగాణ గీతం ఆలపించి, ఆర్డీఓ గణేష్ పిపిటి, చదివి రైతులకు, ప్రజలకు, హాజరైన వారందరికీ భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం- 2025,పై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన సులభతరమైన సామాన్య రైతులు, ప్రజలు బడుగు బలహీన వర్గాల భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త నూతన భూ భారతీ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.గతంలో ధరణి వలన రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించలేకపోయారని, సామాన్య ప్రజలు సివిల్ కోర్టు తదితర మార్గాల ద్వారా న్యాయం పొందలేక అంతవరకు వెళ్ళే స్థితిలో ఉండే వారుకాదని,తద్వారా సమస్యలు అలాగే మిగిలిపోయేవి అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టం- 2025 ద్వారా ప్రతి భూ సమస్యకు పరిష్కార మార్గాలు సెక్షన్ల వారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ఏదైనా సమస్య వచ్చినప్పుడు దరఖాస్తులు స్వీకరించి ఇరు వర్గాల వారికి నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలోనే విచారణ చేసి

**చారిత్రాత్మకం, సులభతరం పారదర్శకమైనది,**

**నూతన భూభారతి చట్టం 2025**

**సామాన్యులకు, బడుగు, బలహీన వర్గాల రైతులు, ప్రజలందరికీ న్యాయమైన సత్వర సేవలు**

**భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం**

**తొర్రూర్ మండలాలలోని రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




సమస్యను పరిష్కరించడం కోసం తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయిలలో నిర్ణీత సమయంలో రైతులకు న్యాయం జరిగేలా చట్టం రూపొందించారని, ప్రస్తుతం అన్ని స్థాయిలలో రైతులకు అప్పీల్ (దరఖాస్తులు ) చేసుకునే అవకాశం ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. అందుకోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకోవడం కోసం పకడ్బందీ ప్రణాళికా ప్రకారం



ముందుకు సాగుతున్నామని రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు ఈ నూతన రెవెన్యూ చట్టం పై అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి కాలంలో న్యాయమైన చిన్న చిన్న వారసత్వ, హద్దుల పంచాయితీలు, పేరు మార్పు, చేర్పులు తదితర భూ సమస్యలను పరిష్కరించే అధికారము రెవెన్యూ అధికారులకు లేకుండా ఉండేదని, గ్రామస్థాయిలో ఎవరు రెవెన్యూ రికార్డులు నిర్వహణ సిబ్బంది లేకపోవడం సమస్యలు అనేకం అలాగే మిగిలిపోయాయి అని గుర్తుకు చేశారు. ప్రస్తుత రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. గ్రామస్థాయిలో గ్రామ పాలన అధికారి, సర్వేయర్లు నియమించడం ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉంటుందని, సరిహద్దులు, భూ వివరాలు, మ్యాపు వివరాలు తదితర రికార్డులు అందుబాటులో ఉంటాయని అన్నారు.దరఖాస్తు చేసుకున్న రైతు యొక్క సమయం పరిష్కార సమయాలను నూతన చట్టంలో సెక్షన్ల వారీగా పూర్తిగా వివరించడం జరిగిందని అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూభారతి చట్టం ద్వారా అందరికీ వేగవంతమైన న్యాయమైన సేవలు అందుతాయన్నారు. గత ధరణి, ప్రస్తుత భూభారతి చట్టం వ్యత్యాసాలపై రైతులకు సవివరంగా ఆయన వివరించారు,ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహ మూర్తి,స్థానిక తహసిల్దార్లు మహేందర్, శ్రీనివాస్ ఎంపిడిఓలు వేణుమాధవ్, పూర్ణచందర్ రెడ్డి, ఎడిఏ విజయ్ చంద్ర, డిటి, నరసయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కు దీటుగా అంగన్వాడి పాఠశాలలు

**పోషకాహారం ఇవ్వడంతో పాటు ఉన్నతమైన విద్య**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ అర్బన్, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రైవేట్ కు దీటుగా మన అంగన్వాడి పాఠశాలలు అని, విద్యార్థుల్లో పోషక లోపం లేకుండా చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమాన్ని జిల్లా లో విజయవంతం గా పూర్తి చేసారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, పిల్లల, దివ్యాంగుల , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోషణా పక్షం ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ పోషణ పక్షం కింద వివిధ కార్యక్రమాలు ఈ నెల 8 నుండి 22 వరకు జిల్లా లో చాలా ఘనంగా జరిగాయాన్నారు .స్వయం పరిశుభ్రత , రక్త హీనత, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో విస్తృతంగా అంగన్వాడీ నిర్వాహకులు అవగాహన కల్పించారన్నారు . ప్రవేట్ కు దీటుగా మన అంగన్వాడీ స్కూల్ లో ప్రి ప్రైమరీ బోధన చాలా మెరుగు పడిందన్నారు.





అంగన్వాడీ టీచర్ లు చాలా అప్ డేట్ అయ్యి చిన్న పిల్లలు లకు ఆసక్తి కరంగా బోదిస్తూన్నరని తెలిపారు. అంగన్వాడీ సెంటర్ లో నమోదు కానీ వారు స్వయం గా వెబ్ సైట్ ద్వారా వివరాలను సమర్పించి మీకు దగ్గర గా ఉండే అంగన్వాడీ కేంద్రాల లో నమోదు కావచ్చున్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థ లో ఉన్నంత మానటరింగ్ విధానంప్రయివేట్ విద్య సంస్థ లలో లేదన్నారు.పోషకాహారం ఇవ్వడం తో పాటు ఉన్నతమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాల లలోనే దొరుకుతుందన్నారు.అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగాజిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకున్న గర్భిణీ లకు కలెక్టర్ దంపతులు రిజ్వాన్ బాషా షేక్, సయ్యద్ అమ్రీన్ చేతుల మీదుగా సామూహిక శ్రీమంతం, 6 నెల లు నిండిన పిల్లలకు అన్న ప్రాసన్న, అంగన్వాడీ ప్రి ప్రైమరీ స్కూల్ లోని 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించారు. అలాగే 9 మంది దివ్యంగులకు అర్షిక ప్రోత్సాహం కింద ఒక్కొక్కరికి 50,000 చొప్పున చెక్కులను అందించారు. ట్రాన్సజెండర్ వెల్ఫేర్ యాక్ట్ కింద జిల్లా లో దరఖాస్తు చేసుకున్న 7 గురి ట్రాన్స్ జెండర్ లకి గుర్తింపు కార్డు, ట్రాన్సజెండర్ సర్టిఫికెట్ ను అందించారు ఈ కార్యక్రమం లో ఫ్లోరెన్స్, డి ఎమ్ ఎచ్ ఓ మల్లిఖార్జున్, జిల్లా చేనేత, జౌలి శాఖ అధికారిని చౌడే శ్వరి, సి డి పి ఓ లు, సూపర్ వైజర్లు,అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచాలి

**సెంటర్లలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 28,మేజర్ న్యూస్ (సూర్య): ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచాలని,సెంటర్లలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వీరబ్రహ్మాచారి, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, ఐకెపి, పౌరసరఫరాల శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, మార్కెటింగ్, రవాణా సంబంధిత అధికారులతో కలిసి సెంటర్లలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ప్యాడి క్లీనర్ ఎలక్ట్రానిక్ సంబంధిత మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కేంద్రాల నిర్వహణ రైతులకు సౌకర్యాలు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు జిల్లాలో విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయ శాఖ ఏడి ఏ మురళి, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా విజయ, నలిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్



జనగామ అర్బన్, మే 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లు అన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్,ఆర్డీవో వెంకన్న లతో కలిసి ఈజిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన వారి నుండి వివరాలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మన్సూర్,మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, , వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొన్న గుర్తు తెలియని వాహనం వ్యక్తి మృతి



తాడ్వాయి ఏప్రిల్ 28మేజర్ న్యూస్ సూర్య: గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీ కొట్టిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం దైవ దర్శనం కొసం వేములవాడకు అటోలో వెలుతున్న ఒక కుటుంబాన్ని గుర్తు తెలియని వాహనం అతి వేగంతో ఢీ కొట్టడంతొ అటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల కేంద్రానికి సమీపంలో గల జాతీయ రహదారి పై చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు.భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, పినపాక మండలం గ్రామం గోపాలరావు పేట గ్రామంకు చెందిన గౌరంట్ల శ్రీను(48) అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనం కోసం వేములవాడకు ఉదయం సమయంలో బయలు దేరాడు.ఈ క్రమంలోనే సమీపంలోని జాతీయ రహదారిపై ఏదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం అటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గోరంట్ల శ్రీను తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా కుటంబ సభ్యుల్లో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తాడ్వాయి ఏస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఎల్లాపూర్ నర్సరీని తనిఖీ చేసిన మేయర్

### నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్న మేయర్

వరంగల్ టౌన్, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య: జీ డబ్ల్యూ ఏం సి ఎల్లాపూర్ లో నిర్వహిస్తున్న నర్సరీని నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ఆకస్మికం గా తనిఖీ చేసి పెంచబడుతున్న మొక్కల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ప్రతి





రోజూ నీళ్లు పోయాలని సూచించారు.ఈ సందర్భంగా సిబ్బంది నిర్వహిస్తున్న డ్యూటీ నిర్వహణ విధానం తో పాటు సమయ పాలన పాటిస్తున్నారా, నర్సరీ లో ఎంతమంది సిబ్బంది పని చేస్తారు, తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. నర్సరీ లో పెంచబడే మొక్కల జాతులను అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను మేయర్ పరిశీలించి నర్సరీ లో ఉపయోగిస్తున్న పనిముట్ల సంబంధ వివరాలను మేయర్ అడిగి తెలుసు కున్నారు. ప్రస్తుతం ఉన్న గ్రీన్ షెడ్ ను విస్తరించి మొక్కలు అన్ని నీడలో ఉండేలా చూడాలని, అదనంగా సిబ్బందికి అవసరమగు పనిముట్లు కల్పించాలని హార్టికల్చర్ అధికారి రమేశ్ ను చరవాణిలో మేయర్ ఆదేశించారు.

# బాధిత కుటుంబానికి ఝాన్సీ రెడ్డి పరామర్శ

తొర్రూరు ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చెవుల లింగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. సోమవారం విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి, వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, బాధిత కుటుంబాలు, అధైర్య పడవద్దు అండగా ఉంటానని తెలిపారు. బాధ్యత కుటుంబాలకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గ్రామంలోఎలాంటి కష్టం వచ్చిన, పార్టీ నాయకత్వం అంతా ఆ కుటుంబానికి అండదండగా ఉండి, మేమున్నాం అనే భరోసా కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ కమిటీల నాయకులు తదితరులు, పాల్గొన్నారు.







## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

శాయంపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రానికి చెందిన మారేపల్లి రవీందర్ ప్రమాదవశాత్తు ఆదివారం మృతి చెందడంతో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ రూరల్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతిల ఆదేశాల మేరకు సోమవారం శాయంపేట మండలం మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి నాగరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారి వెంట మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, పరకాల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాజే రాజేందర్, నాయకులు మారేపల్లి మోహన్, కరణ్ బాబు, సుమన్, తదితరులు ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డా.అశ్వినీ తానాజీ వాఖేడే

వరంగల్ టౌన్, ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిషరించాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డా.అశ్వినీ తానాజీ వాఖేడే అధికారులను ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 115 ఫిర్యాదులు వచ్చాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కమిషనర్





డా.అశ్వినీ తానాజీ వాఖేడే కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఆర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిషరించాలని కమిషనర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లక్ష్మా రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు రాజేశ్వర్, అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణంతోనే పార్టీ పటిష్టం

### డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య: సంస్థాగత నిర్మాణంతోనే కాంగ్రెస్ పార్టీ పటిష్ఠం అవుతుందని, నాయకులు,పార్టీ శ్రేణులు సంస్థాగత నిర్మాణం చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం పై సోమవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా, వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎం.పిలు, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించే టిపిసీసీ నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులతో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా అబ్జర్వర్లుగా కే. వినయ్ రెడ్డి, మాక్సూద్ అహ్మద్ లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. తొలుత రాష్ట్ర, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా అబ్జర్వర్లు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సోమవారం జిల్లా స్థాయి సమావేశంలో, గ్రామశాఖ, మండల, పట్టణ, బ్లాక్ స్థాయి కమిటీలకు సుమారు 5 గురి పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసే వారిని సూచించాలని, పార్టీ పదవులలో ఉండి పార్టీ కొరకు పనిచేయాలని, పని చేయలేనివారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు. హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ




సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో అందరూ భాగస్వాములై ఈ ప్రక్రియ పూర్తి త్వరిత గతిన పూర్తి చేసి హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో ఎం.ఎల్.సీలు బస్వరాజు సారయ్య, , అమీర్ అలీ ఖాన్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, మాజీ ఎం.పిలు సిరిసిల్ల రాజయ్య, పసునూరి దయాకర్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పిసిసి నాయకులు దొమ్మాటి సాంబయ్య, కూచన రవళి, నమిండ్ల శ్రీనివాస్, ప్రణవ్ బాబు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అజీజ్ ఖాన్, ధన్వంతి, బత్తిని శ్రీనివాస్ రావు, ఈ. వి శ్రీనివాస్ రావు, బొద్ది రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ, బ్లాక్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.










## సివిల్ సప్లై అధికారుల ఒత్తిడి నుంచి విముక్తి కల్పించండి

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్): రబి సీజన్ ధాన్యం సన్నబియ్యం ఇవ్వాలని సివిల్ సప్లై అధికారులు తమను ఒత్తిడి చేస్తున్నారని, రబి బాయిల్ బియ్యం మాత్రమే అవుతాయని రా రైస్ సాధ్యం కాదని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ సెల్ లో వినతిపత్రం అందజేశారు. రబి సీజన్ కు సంబంధించిన ధాన్యం నుండి కేవలం ఎప్పుడైనా బాయిల్ బియ్యం మాత్రమే ఇచ్చే వాళ్ళం. నేడు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పేద ప్రజలకు ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ఈ కాలంలో వచ్చే సన్నధాన్యం నుండి సన్న బియ్యం ఇవ్వాలని మిల్లర్లు కూడా రా రైస్ ఇవ్వాలని నిబంధనలు పెట్టింది. రబి కాలంలో ఇక్కడ పండించే ప్రతి రైతుకు బాయిల్ బియ్యం అవుతాయి. రా రైస్ కావు. ఈ విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. కానీ సివిల్ సప్లై అధికారులు మిల్లర్లపై ఒత్తిడి చేసి దిగుమతి చేసుకొని రా బియ్యం పెట్టాల్సిందే అని ఇబ్బందులకు గురి చేయడం సరికాదని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ ని కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైస్ మిల్లర్ వచ్చి ఇప్పుడు వచ్చే దాన్యం నుండి రా రైస్ బియ్యం ఇవ్వలేము అని అధికారుల ఒత్తిడి మేరకు ధాన్యం దించుకుంటే పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఉందని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రగోతం, సహాయ కార్యదర్శి డేగల భద్రయ్య, వియన్ రెడ్డి, జిల్లాలోని సీనియర్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనానికి లారీ ఢీకొని యువకుడు మృతి



తొర్రూరు ఏప్రిల్28 మేజర్ న్యూస్(సూర్య): లారీ ఢీకొట్టడంతో బైక్ పై వెళ్తున్న యువకుడు మృతి చెందిన ఘటన, తొర్రూర్ మండలం పత్తేపురం స్టేజి వద్ద చోటుచేసుకుంది. దంతాలపల్లి మండల కేంద్రా నికి చెందిన రొయ్యల సత్యనారాయణ స్వరూప దంపతులకు కుమారుడు రొయ్యల శ్రీ మంజునాథ్ వయసు(22) అనేవ్యక్తి ద్విచక్ర వాహనంపై దంతాలపల్లి నుండి తన సోదరుని తొర్రూర్ బస్ స్టేషన్ లో దించి వస్తుండగా, సోమవారం ఉదయం 7 గంటల సమయంలో తొర్రూరు మండలం ఫత్తేపురం స్టేజి సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైక్ ను లారీ ఢీకొనడం తో మంజునాథ అనే యువకునికి తీవ్రగాయాలు కావడంతో 108 లోమహబూబాబాద్ జిల్లాఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందడం జరిగింది. విద్యార్థి వరంగల్ లో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు తెలిసింది,ఎండాకాలం సెలవులు దృష్ట ఇంటికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, యువకుని మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు, పోస్టుమార్టం అనంతరం యువకుడి మృతదేహాన్ని తన సొంత గ్రాము అయినా దంతాలపల్లి తీసుకురావడంతో విద్యార్థి బంధుమిత్రులు స్నేహితులు బోరున విల పించారు, అతడికి ఒక సోదరి ఒక సోదరుడు ఉన్నట్లుగా తెలిసింది.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

హనుమకొండ సూర్య,ప్రతినిధి, ఏప్రిల్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఇద్దరు పోలీస్ ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. బదిలీ అయిన వారిలో ప్రస్తుతం సి.సి.ఎస ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న ఎల్. రఘు నర్సంపేట ఇన్స్ స్పెక్టర్ గా బదిలీ కాగా, అలాగే ప్రస్తుతం నర్సంపేట ఇన్ స్పెక్టర్ డి. రమణమూర్తి సి. సి.ఎస్ కు బదిలీ అయ్యారు.

## భూభారతితో నిర్దిష్ట గడువు లోపు

# భూ సమస్యల పరిష్కారం

### పక్కాగా రికార్డుల నిర్వహణ

### పారదర్శకంగా భూముల వివరాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

దేవరుప్పుల, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య: భూభారతితో నిర్దిష్ట గడువులోపు భూ సమస్యలకు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సోమవారం.దేవరప్పుల మండలంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో భూ భారతి చట్టం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై రైతుల సందేహాలను, సమస్య ల గురించి మాట్లాడి నివృత్తి చేసారు. అనంతరం భూ భారతి చట్టం గురించి కలెక్టర్ వివరిస్తూధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు.భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు





కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో, అనంతరం మే లో అన్ని రెవెన్యూ గ్రామాలలో , భూ సమస్యలపై ప్రజల నుండి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన మ్యాప్ పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలం లోని సీతా రాంపురం, సింగరాజు పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు జరగాలని, ఆ వెంటనే ఒపీఎంఎస్ లో అట్టి వివరాలను నమోదు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమం లో మండల తహసీల్దార్ అండాలు, సివిల్ సప్లై డి. టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన పోలీస్ కుటుంబాలకు

## భద్రత చెక్‌లను అందజేసిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన ఏ.ఎస్.ఐ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేష్ కుటుంబాలకు పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల89వేల920 రూపాయల చెక్కు లను సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. కార్యక్రమం అదనపు డీసీపీ రవి, ఎ. ఓ రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే. వీరబ్రహ్మాచారి

తొర్రూర్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య): రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, సంబంధిత సిబ్బందితో కలిసి పెద్ద వంగర, మండల కేంద్రం, తొర్రూరు మండలం వెలికట్టే గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ ఆధ్వర్యంలో నడిచే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ప్యాడి క్లీనర్, మాయిశ్చర్ ధాన్యానికి సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని వేసవికాలం నేపథ్యంలో కావలసిన మౌలిక వసతులు కల్పించాలని,





కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ధాన్యానికి సంబంధించిన రైతు యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా వారి ఖాతాలలో జమ అయ్యే విధంగా సంబంధిత కేంద్రాల నిర్వహకులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వం సూచించిన నామ్స్, సూచనలు ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఎప్పుడు ఎలా తీసుకురావాలో రైతులకు పూర్తి అవగాహన సంబంధిత వ్యవసాయ గ్రామస్థాయి అధికారులు కల్పించాలని సూచించారు. కొనుగోళ్ల కేంద్రాలలో రైతులకు సరిపడా గన్ని సంచులు, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కలెక్టర్ వెంట పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, స్థానిక తహసీల్దారులు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.





# సంఘవిద్రోహశక్తులకు యువత దూరంగా ఉండాలి

**క్రీడలతో మానసిక ఉల్లాసం**

**యువత సన్మార్గంలో నడిస్తే ఉజ్వల భవిష్యత్తు**

**జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే**

**పలిమల మండలంలో వాలీబాల్ క్రీడలను ప్రారంభించిన ఎస్పీ**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి (పలిమల) ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ : సంఘవిద్రోహశక్తులకు యువత దూరంగా ఉండాలని క్రీడలతో మానసిక ఉల్లాసం సంతోపాటు ఒత్తిడి తగ్గుతుందని యువత సన్మార్గంలో నడిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని యువత భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలు గడ్చిరోలి, బీజాపూర్, ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను పలిమేల మండల కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుతో కలిసి ఎస్పీ వాలీబాల్ ఆడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. సరిహద్దు ప్రజలు, యువతతో మమేకమవ్వడమే ప్రజా భరోసా టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ పేర్కొన్నారు. పలిమేల మండలంలో త్వరలోనే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత మావోయిస్ట్ ల మాయ మాటలు నమ్మొద్దని, సంఘవిద్రోహులకు దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బెట్టింగ్లకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొంటే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు . ఈ టోర్నీలో మహారాష్ట్ర గచ్చిరోలి, చతిస్గడ్ బీజాపూర్, ములుగు, భూపాలపల్లికి చెందిన మొత్తం 105 టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవ్ పూర్ కాటారం సిఐ లు, రామచందర్ రావు, నాగార్జున రావు, పలిమెల ఎస్సై రమేష్, ఎస్సైలు పవన్, తమాషా రెడ్డి, మహేందర్ నరేష్, శ్రీనివాస్, వాలీబాల్ క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.





# ఆపరేషన్ కగార్ ను తక్షణమే రద్దు చేయాలి

**మావోయిస్టు పార్టీతో శాంతి చర్యలు జరపాలి**

ఆదివాసి, దళిత, గిరిజన, ప్రజా సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్

ములుగురూరల్ , ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్ సూర్య) : కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్ఘడ్ ప్రభుత్వంతో కలిసి 3కోట్ల ఆదివాసీల జీవనమును యుద్ధభీతికి నెట్టివేసిందని, ఆపరేషన్ కగార్ సైనిక చర్యలను వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ, దళిత, గిరిజన, ప్రజా సంఘాల సమన్వయ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ములుగులోని రాయల్ ప్లాజా లో తుడుందెబ్బ రాష్ట్ర అద్యక్షుడు వట్టం ఉపేదర్ అధ్యక్షతన ఆదివాసీ, గిరిజన, దళిత, ప్రజాసంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్గడ్ ప్రభుత్వంతో కలిసి ఆదివాసీల జీవనాన్ని భయాందోళనలకు గురిచేస్తున్నారని, కగార్ సైనిక చర్య మూలంగా నిరాయుధులైన ఆదివాసీలు, మహిళలు, చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అక్కడ ప్రజలు సాధారణ జీవితం గడపలేక ఇబ్బందులకు గురవుతున్నారని, తాగునీరు సేకరించుకోలేని దీన స్థితిలో ప్రజలు వారికి వారే చనిపోయే స్థితి కి చేరుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవన పరిస్థితిని అర్ధం చేసుకునే విధంగా ప్రభుత్వాల తీరు లేదని, దేశ సరిహద్దులలో యుద్ధం జరుగుతున్న ప్రాంతాలలోని అక్కడి ప్రజలకు సాగు నీరు, తాగు నీరు, ఆహారము వైద్య సదుపాయాలను




కల్పిస్తున్నారన్నారు. కానీ ఇక్కడి ప్రభుత్వాలు ఆదివాసుల పట్ల కనీస ధర్మం కూడా పాటించకుండా ఆహారము, నీళ్లకు వైద్య సదుపాయాలను దూరంచేసి తమంత తామే చనిపోయే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కగార్ సైనిక చర్యను నిలిపివేసి, ఆదివాసీ ప్రాంతంలో అభివృద్ధిని స్థాపించేందుకు తక్షణం మావోయిస్టు పార్టీ తో చర్చలు జరపడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈనెల 30న ములుగు జిల్లా కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించేందుకు తీర్మాణించారు. ఆదివాసులపై అమానవీయమైన చర్యలను నిలిపివేసి, కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలని కోరుతూ నిర్వహించనున్న శాంతి ర్యాలీలో యువత, మహిళలు, ప్రజా, కుల, హక్కుల సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమనాల లక్ష్మయ్య, గోర్ సభ జాతీయ అధ్యక్షుడు జై సింగ్ రాథోడ్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, సోమ రామ్మూర్తి, ఎంఆర్ పిఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య, గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ కిషన్ నాయక్, గోర్ సభ రాష్ట్ర అధ్యక్షుడు మంగిలాల్ నాయక్, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి, ట్రైబల్ డెమోక్రాటిక్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ సింగ్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంపిడి వెంకటేశ్వర్లు, ఎల్ యచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్య రాథోడ్, ఏంఆర్పిఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు జన్ను రవి, అరెం లచ్చు పటేల్, కొప్పుల రవి, ఇర్ప సునిల్, వట్టం కన్నయ్య, చింత కృష్ణ, పునేం బాలకృష్ణ, వట్టం జనార్ధన్, దుగ్గారపు వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు

# సత్వర పరిష్కారం చూపాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 28 మేజర్ న్యూస్: ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి





దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 34 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశ్యం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, అన్ని శాఖల జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన దాన్యం చివరి గింజ వరకు

# ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



### వర్ధన్నపేట వ్యవసాయ

### మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 28: రైతులు పండించిన దాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు. సోమవారం మండలంలోని చెన్నారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యమును విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని వారు సూచించారు. రైతులకు కొనుగోల కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యంలో కేవలం 17 శాతం తేమ మాత్రమే ఉండాలన్నారు. ప్రభుత్వం రైతుల పండించిన దొడ్డు రకం ధన్యానికి రూ. 2300లు, సన్న రకం ధాన్యానికి రూ. 2330లు మద్దతు ధర అందించడంతోపాటు సన్నాలకు రూ. 500లు బోనస్ అందించడం జరుగుతుందన్నారు.

కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం 41 కిలోలు మాత్రమే కంటాలు నిర్వహించాలన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన అనంతరం అకాల వర్షాలకు తడవకుండా చూసుకోవలసిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు. కాంటాలు నిర్వహించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు ఎగుమతి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్లా సహదేవ్, మాజీ సర్పంచులు బర్ల బాబు, సింధం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### డిఎన్ఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగామారమండ్ల యాకూబ్



వర్ధన్నపేట మేజర్ ని సూర్య ఏప్రిల్ 28: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మూడో డివిజన్ కు చెందిన మారముల్లా యాకూబ్ ను దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమ వారం రోజున డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమార్ స్వామి ఉత్తర్వులు జారీ చేశారు. యాకోబు ఉద్యమాలు తెలిసిన వ్యక్తి సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి పోరాట యోధులు అని వారన్నారు. ఎన్నుకోబడిన మారుమూల యాకూబ్ మాట్లాడుతూ దళితుల సమస్యల పైన నిరుద్యోగుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల మిథున్లకు కృతజ్ఞతలు తెలిపారు

### రజతోత్సవ సభతో కాంగ్రెస్ లో వణుకు మొదలైంది

#### టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి



వర్ధనపేట మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 28: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు ఆశేష జనావాహిని తరలి రావడంతో కాంగ్రెస్ పార్టీ వర్గాలలో వనుకు మొదలైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుల్లా కుమారస్వామి అన్నారు. సోమవారం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదినర కాలం గడిచినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలలో వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ తో హైదరాబాదులో హైడ్రా పేరుతో చేసిన విధ్వంసం, ఆరు గ్యారెంటీల అమలు అసంతృప్తికరంగా మారడంతో ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. రైతులకు సాగునీరు సకాలంలో అందించకపోవడంతో పంటలు ఎండిపోయి నష్టపోయారని దీంతో రైతులు కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిరంతరం సాగునీరు, పెట్టుబడి కోసం రైతుబంధు, రైతు బీమా, సకాలంలో రైతుల ఎరువులు అందించడంతో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోవడంతో రైతులు మండిపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సంవత్సరంన్నారా పరిపాలన సాధ్యం కాక రాష్ట్రం ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు. బి ఆర్ ఎస్ 25 సంవత్సరాల (సిల్వర్ జూబ్లీ) కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వర్ధన్నపేట మండల, మున్సిపల్ కార్యకర్తలందరికీ, మాజీ ప్రజా ప్రతినిధి అందరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోధుమల.మధుసూదన్,ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల హిలేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ చొప్పరీ సోమన్న, మాజీ దేవస్థానం చైర్మన్ సిలువేరు కుమార స్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు తోటకూర రాజమణి, బానోత్ అనిత శ్రీనివాస్, పట్టణ యుతూ అధ్యక్షులు తిరుపతి సురేష్, మాజీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొండేటి శ్రీనివాస్, కంజర్ల.రవి, మార్థ.సారంగపాణి, మల్లెపాక.అశోక్, కొండేటి సుధాకర్, జాగీర్ల వీరస్వామి, చిదురాల.కేదరి, ఎండి రాఫికు, గడ్డం.సంతోష్, కొండేటి.సంపత్, చొప్పరి.నరసయ్య, శ్రవణ్, ప్రభాకర్, తదితరు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకలు చూసి కాం(గ్రెసోల్లకు కళ్ళు కుట్టి మాట్లాడుతున్నారు

**నేను రక్షకుడిగా ఉంటే కడియం శ్రీహరి భక్షకుడిగా ఉన్నాడు**

**హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్యూర్**

**కేంద్ర ప్రభుత్వం కక్ష్య కట్టి మావోయిస్టులను చంపుతుంది**

**బీఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య**



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 28,మేజర్ న్యూస్(సూర్య): సిల్వర్ జూబ్లీ వేడుకలు చూసి ఓర్వలేక కాంగ్రెసోళ్లకు కళ్ళు కుట్టి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాజయ్య మాట్లాడారు. ముందుగా పహల్గారామ్ ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి గురుంచి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను కక్ష్య గట్టి చంపడం దారునమన్నారు.కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను చర్చలకు అనుమతించాలని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి బాండ్ పేపర్ల మీద సంతకం పెట్టీ అమలు కాని హామీలు ఇవ్వడం జరిగిందని విమర్శించారు.ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయ్యిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రబిత్వంకమిషన్లు తీసుకోవడంలో సక్సెస్ అయ్యిందన్నారు. రాహుల్ గాంధీకి కప్పం కట్టడానికే అమాయక ప్రజలు ఓట్లు వేసి గుడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేపర్ ఇస్తామని కాంగ్రెస్ నాయకులు సభను అడ్డుకునే కుట్ర చేశారన్నారు. మన రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో 14 వ స్థానానికి పడిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో హైడ్రా పేరుతో 2000 వేల ఇళ్లను కూలగొట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఆయన మెడలు వంచుతామని వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి కడియం శ్రీహరి చేసింది శూన్యమని మాయమాటలు చెప్పి 800 కోట్ల పనులంటూ ఊదరగొడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది యుపిఏ ప్రభుత్వం ఐతే కోట్లాడింది ఆఖఖి బీఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. ఘనపూర్ లో అక్రమ అరెస్టులకు ప్రధాన సూత్రధారుడు కడియం శ్రీహరి మాత్రమెన్నారు. తాను నియోజకవర్గానికి రక్షకుడిగా ఉంటే కడియం భక్షకుడిగా ఉన్నాడని తెలిపారు.బీఆర్ ఎస్ పార్టీ టికెట్ తో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి నీతి నిజాయితీ ఉంటే బీఆర్ ఎస్ పార్టీ సభ్యత్వానికి,ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ తరపున పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసిలు మారపాక రవి, కీర్తి వెంకటేశ్వర్లు,మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగెల రాజు,ఇట్టబోయిన భూపతిరాజు,మహిళ నాయకురాళ్ళు ఊడుగుల భాగ్యలక్ష్మి, నాగపూరి పావని తదితరులు పాల్గొన్నారు.

## ఆక్యుప్రెషర్ థెరపీ ట్రీట్మెంట్ క్యాంప్



స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్28,మేజర్ న్యూస్(సూర్య):నేడు వాసవి వనిత ప్లాటినం క్లబ్ స్టేషన్ ఘనపూర్ అధ్యక్షురాలు గన్ను కళావతి, ప్రధాన కార్యదర్శి పోకలస్వర్ణ మంజుల , కోశాధికారి గన్ను జయలలిత ఆధ్వ ర్యంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి కేంద్రంలోని మారుతి టైల్స్ అండ్ సానిటరీ పక్కన ఆక్యుప్రెషర్ థెరపీ ట్రీట్మెంట్(నాచురోపతి) క్యాంపును ఆదివారం ప్రారంభించడం జరిగిందని క్లబ్ బాధితులు సోమవారం తెలిపారు.ఈ క్యాంపు ఈ నెల 27 నుంచి మే 2 వరకు కొనసాగుతుందని ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు మరల సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 వరకు చికిత్స చేయడం జరుగుతుందని థెరఫిస్టులు రవీంద్ర బిష్ణోయ్,విశాల్ కుమార్,జేపీ గోస్వామి తెలిపారు.చికిత్స నిమిత్తం రిజిస్ట్రేషన్ కొరకు కేవలం 150 రూపాయలు నామమాత్రపు ఫీజు ఉంటుందన్నారు. ఇందులో మెడనొప్పి,కీళ్ల నొప్పి,హార్ట్ ప్రాబ్లమ్,తలనొప్పి ,కళ్ళు, మధుమేహం,రక్తపు పోటు,అసిడిటి, మోకాళ్ళ నొప్పులు ,నడుం నొప్పి,తుంటి నొప్పి ,ఆర్థరైటిస్,నిద్రలేమి,అధిక బరువు,థైరాయిడ్ చెవి,ముక్కు లకు చికిత్స చేయబడునని వారు తెలియజేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ బాద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ , ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు , కోశాధికారి బెజుగం భిక్షపతి, రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జనగామ జిల్లా వాసవి వనిత ప్లాటినం క్లబ్ అధ్యక్షురాలు పడకంటి వరూధిని , ప్రధాన కార్యదర్శురాలు గంగిశెట్టి అనూజ, వనిత ప్లాటినం సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు కల్పించినా రజితోత్సవ సభ విజయవంతమైంది



**సభ విజయవంతంతో కాంగ్రెస్ పార్టీ గుండెలదిరాయి**

**భాగస్వామ్యులైన కార్యకర్తలకు కృతజ్ఞతలు**

**విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 28 మేజర్ న్యూస్:ఎన్ని అడ్డంకులు కల్పించినా రజితోత్సవ బహిరంగ సభ విజయవంతమైందని సభ విజయ వంతంతో కాంగ్రెస్ పార్టీ గుండెలదిరాయని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారంభూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభకు వచ్చే జనసమూహాన్ని చూసి బయపడి ట్రాఫిక్ జామ్ చేయడంలో పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని అన్నారు.సభ విజయవంతం కావడంలో సభకు వెళ్లి వస్తున్న క్రమంలో ఎటువంటి అపశృతి జరగకుండా ముఖ్య భూమిక పోషించిన పట్టణ మండల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు నమ్మి అధికారాన్ని వాళ్ళకివ్వడం జరిగిందని.ఒకే సంతకంతో నేను రెండు లక్షలు రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేకపోతున్నప్పుడు దేవుళ్ళ మీద ఒట్టు పెట్టుకున్నారని విమర్శించారు. భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమంత్రి భగవంతుడి మీద ఒట్టు వేసి నేను ఈ స్కీములు పూర్తి చేస్తా అని చెప్పి ఇంత ఘోరంగా మాట తప్పినట్టువంటి సందర్భాలు లేవని అది కేవలం రేవంత్ రెడ్డి కి మాత్రమే దక్కిందని గండ్ర అన్నారు. దేవుని ఆగ్రహాన్నికి రేవంత్ రెడ్డి చవిచూసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉన్న సమస్యలు వచ్చినా కరోనా లాంటి ఒక విపత్కరమైనవ్యాధి వచ్చిన అవసరమైతే ఉద్యోగుల జీతాలైన ఆపివేస్తాం తప్ప రైతుబంధు ఆపన ని రైతులకు వర్షం చినుకు పడేకంటే ముందే పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5 వేలు ఇచ్చిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలు చదివి ఎంతమందికి మంజూరు చేశారో చెప్పడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలకు తమ పార్టీ ప్రత్యామ్నాయమవుతుందన్నారు.

# మట్టి తవ్వకాలను అడ్డుకున్న ముదిరాజ్ కులస్తులపై నేతల దౌర్జన్యం

### జీవనోపాధి కోల్పోతున్నామంటూ

### ముదిరాజ్ కులస్తుల ఆగ్రహం

### కాంట్రాక్టర్ కు కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ నేతలు

### అంటూ గ్రామస్తులు మండిపాటు



పరకాల రూరల్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ నేతలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ కాంట్రాక్టర్ కు కొమ్ము కాస్తూ ముదిరాజ్ కులస్తులపై దౌర్జన్యానికి దిగడం సరైన పద్ధతి కాదు అని గ్రామ ప్రజలు ముదిరాజ్ కులస్తులు కాంగ్రెస్ నేతలపై మండిపడుతున్నారు. సోమవారం గ్రామంలోని వంకాయ కుంట చెరువులో మట్టి తీస్తున్న వాహనాలను గ్రామ ముదిరాజ్ కులస్తులు జీవనోపాధి కోల్పోతున్నామంటూ చెరువు నల్ల మట్టి లేకుండా తీసివేసి మొరం తేలేలా లోతు కావడం వలన చేప పిల్లలు పెరుగుదల తగ్గిందని మా చెరువులో మట్టి తీయొద్దు అంటూ ముదిరాజ్ కులస్తులు అడ్డుకోగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ ముదిరాజ్ కుల పెద్దలపై కులస్తులపై దౌర్జన్యానికి దిగి గల్ల పట్టి దాడులకు పాల్పడినట్లు ముదిరాజ్ కులస్తులు వాపోతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మా గ్రామంలో ఉన్న వంకాయ కుంట చెరువులో ఇప్పటికే లోతు ఉండటం వల్ల కుల కులస్తులమందరం చేప పిల్లలు పోయడం వల్ల చేపలు పెరుగుదల తగ్గిపోయిందని నల్ల మట్టి మొత్తం తీసి మొరం మాత్రమే ఉండడం వలన చేప పిల్లలు ఎదగలేకపోతున్నాయని అదే తరుణంలో మళ్లీ ఇప్పుడు ఇస్తే ఆయనతో చేప పిల్లలు ఎదుగుదల లేకుండా పోతాయని మా చెరువులో మట్టి తీయొద్దు అని అడ్డుకోగా మాపై మా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగి దాడులు చేస్తున్నారని వాపోయారు. అదే కాకుండా గత కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ బడా నేతల అండతో వంకాయ కుంట చెరువులో మట్టి తీయడానికి వచ్చిన వాహనాలను గ్రామస్తులు అడ్డుకోగా వెనుతిరిగి వెళ్లడం జరిగింది. మళ్లీ చెరువులో మట్టి తీయనిస్తేనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని బడా నేత చెప్పారని మళ్లీ సోమవారం గ్రామ కాంగ్రెస్ నేతల అండదండలతో వాహనాలతో చెరువులోకి వచ్చి మొరం తీయడం ప్రారంభించారు వాహనాలను ముదిరాజు కులస్తులు అడ్డుకోవడం జరిగింది. అదే కాకుండా గ్రామస్తులు అందరూ కొండా మురళి దగ్గరికి వెళ్లారని కొండా మురళి అధికారులకు అనుమతులు రద్దు చేయాలని చెప్పడం జరిగిందని అతని దగ్గరికి పోయినందుకే అదే కక్ష తో చెరువులో కచ్చితంగా మట్టి తీస్తామని గ్రామ కాంగ్రెస్ నేతలు అనడంతో ముదిరాజ్ కులస్తులు ఎలా మట్టి తీస్తారో గ్రామ చెరువు పై రాజకీయాలు చేయడం సరైనది కాదు అంటూ కులస్తుల అందరం ఏకమైదం దేనికైనా రెడీ అంటూ ఇరు వర్గాలు మాటల వర్షం కురిపించుకున్నారు . సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ముదిరాజ్ కులస్తులను కాంగ్రెస్ నాయకులను సంప్రదింపులు చేయడానికి చూసిన ససేమి అంటూ వాహనాలను అడ్డుకోవడం జరిగింది. గ్రామస్తుల మధ్య కాంట్రాక్టర్ జరగవలసిన జగడం చినిగి చినిగి గాలి వాన అయినట్లు కొండా వర్సెస్ రేవూరి మధ్యల చిచ్చు రేగేలా కళ్ళ ముందు కనబడుచున్నది.







# కర్రెగుట్టపై కగారు ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలి

### ఆదివాసీల అభివృద్ధికి పాటుపడాలి

### ఆదివాసి సంఘుల డిమాండ్

తాడ్వాయి ఏప్రిల్ 28మేజర్ న్యూస్ సూర్య : కర్రెగుట్టపై ఆపరేషన్ వెంటనే నిలిపివేసి అభివృద్ధికి పాటుపడాలని ఆదివాసీల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసీ సంఘుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్రే గుట్టపై కేంద్రబలగాలు చేస్తూన్న ఆపరేషన్ కగార్ను వెంటనే నిలిపివేయాలని,మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ బలగాలు మావోయిస్టుల గాలింపుల నేపథ్యంలో అమాయక ఆదివాసి బిడ్డలను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపుతున్నరని ఆరోపించారు. ఆదివాసి వనరులను దోచుకోవడానికి కగార్ ఆపరేషన్ పేరిట ఆదివాసి బిడ్డలపై జనుగుతున్న అగయిత్యాలను నిలిపి ఆదివాసి మహిళలను అత్యాచారం చేస్తు,ఆదివాసి యువకులను కాల్చి చంపుతున్న కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మావోయిస్టుల పేరుతో ఒక్క పక్క కేంద్రబలగాలు, మరోపక్క రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఆదివాసి బతుకులను చిన్న భిన్నం చేస్తున్నయన్నారు. అడవులలో మోహరించిన కేంద్రం బలగాలు కుంబిగ్ లను నిలిపివేసి తెలంగాణ చతిస్గడ్ సరిహద్దు అడవుల్లో కర్రెగుట్ట ఆటవి ప్రాంతంలో జరుగుతున్న కూంబింగ్ ల ద్వారా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ,రాథోడ్ గోర్, జాతీయ అధ్యక్షులు,గుగ్గిళ్ళ పీరయ్య ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,రామణాల లక్ష్మయ్య ,ఆదివాసీ జాతీయ నాయకులు, అరెం లచ్చుపటేల్ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొప్పుల రవి ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఇర్ప సునీల్ దొర ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు,మోకాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



పాలకుర్తి ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో ఎస్ సి కాలనీ కి చెందిన గాదెపాక కుమార్ అనారోగ్యంతో ఈ నెల 16 తేదీన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య సోమవారం కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య కోమలత, కుమారులు లోకేష్, రాజేష్, సోదరులు క్రిష్ణ యాకయ్య, మహేందర్, తల్లి ఐలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్, ఎడవెల్లి పురుషోత్తం, ఎండి సలీం, ఎండి నజీర్, మామిండ్ల యాకయ్య, సలేంద్ర సంపత్ యాదవ్, ఎండి యాకుబ్, రెహమాన్,ఆకుల నాగరాజు, గాయాల ఎల్లయ్య, గడపురం భాస్కర్, పసులాది ఐలయ్య, గాదేపాక శ్రీధర్, గాదెపాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎల్ఐసి ఏజెంట్ గా జాటోత్ హరిచంద్ నాయక్



ఇనుగుర్తి, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలో ఎల్ఐసి ఏజెంట్ గా పనిచేస్తున్న ఇనుగుర్తి మండలంలోని చీన్యా తండాకు చెందిన జాటోత్ హరిచంద్ నాయక్ నిర్దేశించిన ఎల్ఐసి పాలసీలు చేసినందుకు మరియు పాలసీదారులకు ఉత్తమ సేవలను అందించినందుకు గాను సోమవారం ఆ బ్రాంచ్ మేనేజర్ పి.బాను అతన్ని ఉత్తమ ఎల్ఐసి ఏజెంట్ గా ప్రకటించి మై ఎల్ఐసి మై ప్రైడ్ అనే బంగారు పతకంతో సత్కరించారు. ఇలాగే భవిష్యత్తులో పాలసీదారులకు మెరుగైన సేవలు అందించి వరంగల్ డివిజన్ పేరు ప్రఖ్యాతలు సాధించాలని అన్నారు. అనంతరం జాటోత్ హరిచంద్ మాట్లాడుతూ ఉత్తమ ఎల్ఐసి ఏజెంట్గా ప్రకటించినందుకు చాలా గర్వపడుతున్నానని, నన్ను నమ్మిన ఎల్ఐసి పాలసీదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి నాణ్యమైన సేవలను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎల్ఐసి అసోసియేట్ సాంబమూర్తి,తోటి ఎల్ఐసి ఏజెంట్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మనుమని మరణం జీర్ణించుకోలేక మనస్థాపంతో తాత మృతి.



కొత్తగూడ ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన గువ్వ ప్రేమేశ్వర్ ఈనెల 24 న పెగడపల్లి- కొత్త పల్లి మధ్య జరిగినఘోర,రోడ్డుప్రమాదంలో మరణించడం జరిగింది.సరిగ్గా మనమని5వరోజునఒక్కగానొక్క కొడుకుకు ఒక్కడే కుమారుడు కావడంతో తీవ్ర మనస్తాపం చెందిన ప్రేమేశ్వర్ తాత గువ్వ వెంకటయ్య మరణించడం జరిగింది. ఒక్క రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాలను తీవ్ర శోకసముద్రంలో ముంచింది. ఒకే కుటుంబానికి చెందిన మనవడు తాత చనిపోవడంతో పొగుళ్లపల్లీ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి





### -అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్28, మేజర్ న్యూస్ (సూర్య)ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్బం గా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలో ఎ.ఎన్.ఎం. గా వైద్య సేవలు అందించిన కె. జ్యోతిని డిప్యుటేషన్ పై వేరే గ్రామానికి పంపివ్వడం జరిగిందని, అట్టి ఎ.ఎన్.ఎం.ను తమ గ్రామంలోనే కొనసాగేలా చూడాలని కోరారు. మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షులు రేషన్ షాపుల ద్వారా తెల్ల కార్డు కలిగిన లబ్ది దారులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయబడుతున్న సన్నబియ్యం సరైన తూకంతో అందించాలని కోరారు. మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన దాసరి విజయ తన పేరు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో ఉన్నదని అట్టి జాబితా నుండి తన పేరును తొలగించుటకు కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తనకు న్యాయం చేయాలని అదే విధంగా తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయగలరని కోరారు. ఈ సందర్భంగా రెవెన్యూ( 37 ),మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్( 6),డి.ఆర్.డి.ఓ( 6 ),హౌసింగ్ డిపార్ట్మెంట్( 8 ) ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి ఈ రోజు ప్రజావాణి లో వచ్చిన (78) దరఖాస్తులను పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి లో మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, సి.పి.ఓ సుబ్బారావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, బి.సి, ఎస్.సి డెవలప్మెంట్ అధికారులు నరసింహా స్వామి, శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశారాం, ఎంప్లాయ్ మెంట్ అధికారి రజిత, హౌసింగ్ అధికారి రాజయ్యఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, పెన్షన్ విభాగం అధికారి శంకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్ కుమార్, వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో కేంద్రప్రభుత్వం పోలీస్ దాడులను ఆపివెయ్యాలి






### - కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
### న్యూడెమోక్రసీ,బీ ఎస్పీ,తెలంగాణ ఉద్యమ కారుల సంఘం డిమాండ్
### - దంతాలపల్లి మండల కేంద్రంలో శాంతి నిరసన

దంతాలపల్లి ఏప్రిల్ 28(సూర్య న్యూస్): ఆదివాసుల అననం రాజ్యాంగ విరుద్ధమని,కర్రె గుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఏకపక్ష దాడులను ఆపాలని,కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు నిర్వహించాలని సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా దంతాలపల్లి మండలంలో సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ,బిఎస్పీ,ప్రజా సంఘాలు,తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దంతాలపల్లి మండలకేంద్రం నిరసన, శాంతి ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్బంగా న్యూ డెమోక్రాసి డివిజన్ కార్యదర్శి ఊడ్గుల లింగన్న ,బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, తెలంగాణ ఉద్యమ కారుల సంఘము మండల అధ్యక్షుడు మిడత పల్లి వెంకన్న మాట్లాడుతూ చత్తీస్ ఘడ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట యుద్ధ క్షేత్రాన్ని మరిపిస్తుందని ఆయన అన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ ఆయన అన్నారు. వేలాది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. అడవి సంపద, ప్రకృతి ఖనిజ సంపద కార్పొరేట్ ఆధిపతులు అంబానీ ఆదానీలకు అప్పచెప్పే కుట్రలో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు,మావోయిస్టులు ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్దమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహారించడం సరికాదని,శాంతియుత వాతావరణ కోసం ప్రభుత్వం చొరవ చూపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఏం ఎస్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఇరుగు నాగన్న, డివిజన్ నాయకులు జక్కుల యాకసాయిలు, కొమ్ము నరేష్ బి ఎస్ పి మండల అధ్యక్షులు,వల్లపు సాయిలు, నాగనబోయిన సంపత్, వెంకన్న, మందడి వెంకట్ రెడ్డి, అలువాల అన్వేష్ అంబేద్కర్ సంఘం మండల కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**139 వ మేడే ను జయప్రదం చేయండి.**

**కామ్రేడ్ పర్వత కోటేష్**

మహబూబాబాద్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య)హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు అనుబంధ హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 139 వ మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన గోడ పత్రికలను సోమవారం హమాలీల ఆధ్వర్యంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ లొఉంది ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ పర్వత కోటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడాతూ స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు.

మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 139 వ మే డే లో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీ ఫెడరేషన్ జిల్లా నాయకులు సురేష్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో లింగన్న,రామ్మూర్తి, ఉప్పలయ్య, వెంకన్న,బి టి సి రవి,వెంకటేష్, అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఎంపిడీవో కు వినతి పత్రం



శాయంపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య : అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని బహుజన సంక్షేమ సంఘం( బి ఎస్ ఎస్ ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీడీవో హరిచంద్రకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఎంతోమంది నిరుపేద ఇల్లు లేని అభాగ్యులు సొంతింటి కల నెరవేర్చుకోవడానికి ఎదురుచూస్తున్నారని, వారికి లబ్ధి చేకూర్చి ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు ఎంతమంది ఉన్నారో గుర్తించి మొదటి విడత లోని వారికి ఇండ్లు మంజూరు చేసి వారి కలలను నెరవేర్చాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో తమకు ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూశారని కానీ వారికి ఎలాంటి ఉపయోగం లేదని నిరాశ చెందారని వాపోయారు. నిలువ నీడ లేకుండా నిరుపేదల సొంతిల్లు లేక ఇతర ఇండ్లలో అద్దెకు ఉంటూ కష్టపడుతూ జీవనం కొనసాగిస్తున్నారని, కొంతమంది సొంతంగా ఇల్లు లేక వేరే ప్రాంతాలకు వలస వెళ్లి కూలినాలి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిన్ను లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇంటిని నిర్మించి సొంతింటి కలను సహకారం చేయాలని కోరారు. అలా జరగనియెడల పేద ప్రజలతో కలిసి, అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు ఏకమై ప్రభుత్వంపై ఉద్యమాలు ఇస్తామని చరిచారు.

## గుగులోతు సుధాకర్ పార్థివదేహానికి నివాళులు

**సుధాకర్ మరణం పార్టీకి తీరని లోటు**

**- కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి**

**నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**



దేవరుప్పుల ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని పెద్దతండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గూగులోతు సుధాకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి వారి ఇంటికి వెళ్లి సుధాకర్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సుధాకర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని సుధాకర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఝాన్సీ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు మండల యువత అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ నాయకులు రామచంద్రనాయక్ తోటకూరి పాండుకృష్ణ ఓడపల్లి రవి రెడ్డిరాజుల రమేష్ బోనగిరి యాకస్వామి దావెర అనిల్ జక్కుల గంగరాజు గుగులోతు రాజేందర్ నరేందర్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు ఉన్నారు.

# సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్**

దేవరుప్పుల ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని పెద్దతండా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ సుధాకర్ మరణించగా సోమవారం వారి ఇంటికి వెళ్ళి వారి భౌతికదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో వారి పాలకుర్తి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసంపల్లి మహేందర్,కౌడగాని సోంనర్సయ్య,సుడిగల నరేష్,పత్తేపురపు శేఖర్,బానోత్ రమేష్,భాస్కర్,గుగులోత్ నర్సింహా,గుగులోత్ అబ్బుల్,గుగులోత్ రాజేందర్,గుగులోత్ ప్రవీణ్,అంగోత్ నమ,కిషన్,భాస్కర్,ధర్మ గడ్డ తండా అధ్యక్షుడు యాద,ధరవాత్ తండా అధ్యక్షుడు దారావత్ రవీందర్,చిప్పరాళ్ల బండ తండా అధ్యక్షుడు దారావత్ యాకన్న,పొట్టిగుట్ట తండా అధ్యక్షుడు



నునావత్ నర్సింహా,పడమటి తండా అధ్యక్షుడు జాటోత్ వీరన్న,లకావత్ తండా అధ్యక్షుడు బోడ యాకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల, మావోయిస్టుల హత్యలను, వారిపై దాడులను వ్యతిరేకించండి.



**మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం**

**శాంతి చర్చలు జరపాలి....**

**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్.**

మహబూబాబాద్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య) ఆదివాసీ జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం కామ్రేడ్"హాలవతు లింగ్యా అధ్యక్షతన సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బండారి ఐలయ్య ప్రసంగిస్తూ బడా కార్పొరేట్ శక్తులకు ఖనిజ వనరులను అప్పగించడానికి అడవులలో జీవిస్తున్న ఆదివాసి, గిరిజనులను ఖాళీ చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు సుమారుగా 20వేల మంది తో ఆదివాసి గిరిజనులను అతికిరాతకంగా చంపివేయడం న్యాయ సూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశ సరిహద్దులలో ఉగ్రవాదులపై, విదేశీయులపై ఉపయోగించాల్సిన ఆయుధాలను డ్రోన్ లు ద్వారా, యుద్ధ విమానాల ద్వారా బాంబులు వేసి సామాన్య ప్రజలను కిరాతకంగా, దారుణంగా హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే 80 శాతం మంది పేద ప్రజల యొక్క మౌలిక సమస్యలను పరిష్కారం చేయకుండా ప్రశ్నించే వారిపై తీవ్రనిబంధాన్ని, అత్యంత నిర్బంధాన్ని ఉపయోగిస్తూ చంపి వేస్తున్నారన్నారు. ఒకపక్క శాంతి చర్చలు జరపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ ఖాతారు చేయకుండా అడవులను కాళి చేసి దోపిడీ దారులకు ఖనిజ వనరులను అప్పగించడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ,అమిత్ షా పాలన కొనసాగిస్తున్నారని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తక్షణమే ఆపరేషన్ ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ దేవేందర్, సూర్యం, బట్టు చైతన్య బోనగిరి మధు ఎస్కే బాబన్న, చారీ హరీష్, ఊకే పద్మ , తుడుం వీరభద్రం, సామ పాపయ్య, తెల్లబోయిన లక్ష్మయ్య, రామచంద్రుల మురళి, ఏపూరి వీరభద్రం, నాగేశ్వరరావు ఐలయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 29 ఏప్రిల్ 2025

## ద్విచక్ర వాహనానికి లారీ ఢీకొని యువకుడు మృతి

**- దంతాలపల్లి కి చెందిన రొయ్యల శ్రీ మంజునాథ్**



దంతాలపల్లి ఏప్రిల్28 (సూర్య న్యూస్) మండల కేంద్రానికి చెందిన రొయ్యల సత్యనారాయణ స్వరూప దంపతులకు కుమారుడు రొయ్యల శ్రీ మంజునాథ్ వయసు(22) అనేవ్యక్తి ద్విచక్ర వాహనంపై దంతాలపల్లి నుండి తన సోదరుని తొర్రూర్ లో దించి వస్తుండగా, సోమవారం ఉదయం ఏడు గంటల సమయంలో తొర్రూరు మండలం ఫత్తేపురం స్టేజి సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైక్ ను లారీ ఢీకొనడం తో వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో 108 లోమహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందడం జరిగింది. విద్యార్థి వరంగల్ లో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు తెలిసింది,ఎండాకాలం సెలవులు దృష్ట ఇంటికి వచ్చినట్లు తెలియ వచ్చింది కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు, పోస్టుమార్టం అనంతరం యువకుడి మృతదేహాన్ని తన సొంత గ్రాము అయినా దంతాలపల్లి తీసుకురావడంతో విద్యార్థి బంధుమిత్రులు స్నేహితులు బోరున విల పించారు, అతడికి ఒక సోదరి ఒక సోదరుడు ఉన్నట్లుగా తెలిసింది.

## వరంగల్ రజతోత్సవ మహాసభ సక్సెస్

**గులాబీ సైనికులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు**

**మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



దేవరుప్పుల ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య):బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 24 సంవత్సరాలు నిర్విఘ్నంగా విజయవంతంగా పూర్తి చేసుకొని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో నిర్వహించిన రజతోత్సవ మహాసభ విజయవంతంగా దేశ చరిత్రలోనే నిలిచిపోయేలా జరిగిందని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ మహాసభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి స్వచ్ఛందంగా వివిధ రకాలుగా వేలాదిగా, లక్షలాదిగా తరలి వచ్చిన ప్రజానీకానికి, సమన్వయం చేసిన వివిధ స్థాయిలలోని ముఖ్య నాయకులతో పాటుగా సభ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు. దేవరుప్పుల మండలం నుండి పార్టీ శ్రేణులను సమన్వయ పరిచిన జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం, జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మండల ముఖ్య నాయకులు ఏల సుందర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్, మండల సీనియర్ నాయకులు గ్రామ ఇన్చార్జీలు ముఖ్య కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

# రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే.

**-ఎల్కతుర్తి రజతోత్సవ సభ సక్సెస్.**

**-క్యాడర్ లో నయా జోష్.**

**-మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్.**



కురవి ఏప్రిల్ 28,మేజర్ న్యూస్ (సూర్య):రానున్నన్నది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే నని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం కురవి మండలం అయ్యగారిపల్లి లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ ఎల్కతుర్తి రజతోత్సవ సభ సక్సెస్ కావడంతో క్యాడర్ లో నయా జోష్ సంతరంచుకుందని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పై ఎనలేని ఆధారాభిమానలను చూపించి నియోజకవర్గ వ్యాప్తంగా 600వాహన్నాల్లో ఎల్కతుర్తి సభకు తరలి వెళ్లి విజయవంతం చేసిన ప్రజలకు,నిర్విరామం గా పనిచేసిన మాజీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ జిల్లానాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, కాంపల్లి సొసైటీ చైర్మన్ కొండపల్లి శ్రీదేవి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య, పార్టీ నాయకులు కాలం తిరుపతిరెడ్డి, తేజావత్ భోజునాయక్, పెద్దివెంకన్న గౌడ్, నూతక్కి నరసింహారావు, కందుల దర్గయ్య, గొల్లముడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దంతాలపల్లికి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి రాక

**భూభారతి అవగాహన కార్యక్రమం**

**-ఏఎంసి వైస్ చైర్మన్ బట్టునాయక్,**

**-తహసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి,**

**వ్యవసాయ శాఖ అధికారిని పి వాహిని**





దంతాలపల్లి ఏప్రిల్28( సూర్య న్యూస్) నేడు దంతాలపల్లి మండల కేంద్రంలో సాయి బాలాజీ గార్డెన్ లో ఉదయం 11:00 గంటల సమయంలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు, ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ బట్టు నాయక్, మండల తహసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారిని పి.వాహిని తెలియజేశారు

జూన్ 2 వ తేది నుండి అమలు కానున్న ఈ చట్టానికి సంబంధించి రైతుల భూ సమస్యల పరిష్కారం, లావణ్య పట్టాల పరిష్కారం, సాదా బైనమాల పరిష్కారం, ఆర్ ఓ ఆర్ చట్టానికి సంబంధించి పూర్తి అవగాహన సదస్సు మన దంతాలపల్లి మండల కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్స్ లో మంగళవారం కలదుఈ కార్యక్రమంలో రైతులకు ఉన్న పూర్తి సమస్యలను వారికి ఉన్న అనుమానాలను అధికారులు కొత్త చట్టం ద్వారా నివృత్తి చేసి వారి సమస్యలు పరిష్కరించ బడతాయని అన్నారు ఈ కార్యక్రమమ్ లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ గౌరవ డాక్టర్ రామచంద్రనాయక్ అదే విధంగా గౌరవ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొనున్నారని తెలియజేశారుకావున దంతాలపల్లి మండలం లోని రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులుఉదయం 11:00 గంటల సమయంలో సకాలంలో అధిక సంఖ్యలో హాజరు ప్రజలకు తెలియజేశారు

## బి ఆర్ ఎస్ 25వ రజతోత్సవ సభ విజయవంతమైనందుకు

## కాజీపేట చౌరస్తాలో సంబురాలు చేసుకున్న నాయకులు





కాజీపేట ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య) భారతీయ రాష్ట్ర సమితి పార్టీ 25వ రజతోత్సవ సభ ను విజయవంతమైనందుకు కాజీపేట చౌరస్తాలో 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసిన కాజీపేట బి.ఆర్.ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు బి.ఆర్.ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25వ రజోత్సవ సభ ను సక్సెస్ చేసిన అన్ని వర్గాల ప్రజలకు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ కెసిఆర్ ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచమే అబ్బురపరిచే విధంగా సభలు సమాసాలు పెట్టడంలో దీటైన నాయకుడు కేసీఆర్ కొంతమంది చీడపురుగు లాంటి నాయకులు కాంగ్రెస్ దద్దమ్మలు మీటింగ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకునే నాయకులారా ఖబర్దార్.... ఇప్పుడైనా కేసీఆర్ కోసం తెలుసుకోండి, కేసీఆర్ అంటేనే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, తెలంగాణ స్త్రీమూర్తులు అంటే కేసీఆర్ కు ఒక తల్లి.., ఒక చెల్లి.., తోబుట్టు లాగా చూసుకునే కేసీఆర్ కోసం ఒక్క స్త్రీ రాలేదని అంటారా.... వారు ఎండ తాకిడికి వారి ఆరోగ్యం కాపాడుకోవాలని సభ ఏర్పాట్లకు ముందే స్త్రీమూర్తులందరికీ తెలియజేశారు. మీలాగా మీలాంటి ఆరు బోగస్ గ్యారంటీల్లా, మీ లాగా దొంగ మాటలు ఏనాడూ మాట్లాడలేదు. ఇప్పటికైనా రజతోత్సవ సభను చూసుకొని కళ్ళు మండేలా కాకుండా తెలంగాణ ప్రజల గొంతు నిండేలా మాట్లాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, సిరిమల్ల దశరథం, నయీమ్ జుబేర్, కొండ్ర శంకర్, తండమల్ల వేణు, మరియాల కృష్ణ, బరిగల వినయ్, ఎస్.కె మహమూద్, మతిన్, ఇమ్మడి రవి, సందీప్, గాజుల విజయ్, దూపెల్లి శివ, మండల సుబ్బు, సంకు రేవంత్, పోతుల సాంబయ్య, పడిదల శేఖర్, బండి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు





**రైతుల సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం అవుతాయి, వరి ధాన్యాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,**

పెద్దవంగర, ఏప్రిల్ 28, (సూర్య న్యూస్):రైతుల భూ సమస్యలు భూభారతి ద్వారా తీరుతాయని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ రైతుల యొక్క భూ సమస్యలు ఈ భూభారతి ద్వారా పరిష్కారం అవుతాయని గ్రామాలలో భూ సమస్యలు చాలా ఉన్నాయని, వాటన్నింటికి పరిష్కార మార్గమే భూభారతి అని అన్నారు. అనంతరం సొసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తాలులేకుండా చూసుకొని తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ధాన్యాన్ని రైతులు తొందరపడి దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వీర బ్రహ్మచారి, పాక్స్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఎమ్మార్వో మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్,మండల వ్యవసాయ అధికారి స్వామినాథ్, ఏపిఎం రమణాచారి,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞతలు

**-బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**



దేవరుప్పుల ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య):ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు, యువతకు, అభిమానులకు బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మహాసభ విజయవంతం చేయడంలో భాగస్వాములైన బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, యువజన నాయకులకు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ సభను విజయవంతం చేసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

**-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్**



పాలకుర్తి ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు, యువతకు, అభిమానులకు బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మహాసభ విజయవంతం చేయడంలో భాగస్వాములైన బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు, గ్రామపార్టీ ఇంచార్జ్‌లకు,కార్యకర్తలకు, యువజన నాయకులకు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## రిసోర్స్ పర్సన్స్ గా అప్లై చేసుకున్న వారు ఇంటర్వ్యూ, డెమో లకు హాజరవ్వాలి....డాక్టర్ రవీందర్ రెడ్డి

మహబూబాబాద్ ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లాలోని ప్రాథమిక స్థాయి, ప్రాథమికోన్నత స్థాయి, హై స్కూల్ స్థాయి లో వివిధ సబ్జెక్టులో జిల్లా డి ఆర్ పి గా పనిచేయుటకు అప్లై చేసుకున్నటువంటి ఉపాధ్యాయులు 29 ఏప్రిల్ 2025(మంగళ వారం) ఉదయం 9.00 గంటల నుండి మహబూబాబాద్ లోని అనంతరం మోడల్ స్కూల్లో జరుగు డి ఆర్ పి ల ఎంపిక కార్యక్రమనికి తమ వ్యక్తిగత సమాచారంతో హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## కర్రెగుట్టపై కగారు ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలి.. ఆదివాసీల అభివృద్ధికి పాటుపడాలి. ఆదివాసి సంఘుల డిమాండ్.



తాడ్వాయి ఏప్రిల్ 28మేజర్ న్యూస్ సూర్య కర్రెగుట్టపై ఆపరేషన్ వెంటనే నిలిపివేసి అభివృద్ధికి పాటుపడాలని ఆదివాసీల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసీ సంఘుల ఆద్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్రే గుట్టపై కేంద్రబలగాలు చేస్తూన్న ఆపరేషన్ కగార్ను వెంటనే నిలిపివేయాలని,మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ బలగాలు మావోయిస్టుల గాలింపుల నేపథ్యంలో అమాయక ఆదివాసి బిడ్డలను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపుతున్నరని ఆరోపించారు. ఆదివాసి వనరులను దోచుకోవడానికి కగార్ ఆపరేషన్ పేరిట ఆదివాసి బిడ్డలపై జనుగుతున్న అగయిత్యాలను నిలిపి ఆదివాసి మహిళలను అత్యాచారం చేస్తు,ఆదివాసి యువకులను కాల్చి చంపుతున్న కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా పై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మావోయిస్టుల పేరుతో ఒక్క పక్క కేంద్రబలగాలు, మరోపక్క రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఆదివాసి బతుకులను చిన్న భిన్నం చేస్తున్నయన్నారు. అడవులలో మోహరించిన కేంద్రం బలగాలు కుంబిగ్ లను నిలిపివేసి తెలంగాణ చతిస్గడ్ సరిహద్దు అడవుల్లో కర్రేగుట్ట ఆటవి ప్రాంతంలో జరుగుతున్న కూంబింగ్ ల ద్వారా ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ,రాథోడ్ గోర్, జాతీయ అధ్యక్షులు,గుగ్గిళ్ళ పీరయ్య ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు,రామణాల లక్ష్మయ్య ,ఆదివాసీ జాతీయ నాయకులు, అరెం లచ్చుపటేల్ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్కొప్పుల రవి ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఇర్ప సునీల్ దొర ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు,మోకాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.